సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,15 జూన్ 2024

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై హర్షం

- యువ న్యాయవాది కృష్ణారెడ్డి
- థాంక్యూ సీఎం చంద్రబాబు అంటూ మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాట ప్రకారమే ల్యాండ్ టాకీలింగ్ యాక్ట్ సీఎం చంద్రబాబు రద్దు చేయడం పట్ల థాంక్యూ సీఎం అంటూ ప్రముఖ న్యాయవాది కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్యపేట ఆంజనేయనగర్‌లో తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అనుకూలంగా లేని గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకుని వస్తే మొట్టమొదటిసారిగా కర్నూలు జిల్లా నుండి న్యాయవాదులు దీనిని వ్యతిరేకించడం జరిగిందని, ఇది ప్రజలను రక్షించే చట్టం కాదని ప్రజలను భక్షించే చట్టమని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును కలవడం జరిగిందని, ఈ చట్టాలు అధికారంలోకి రాగానే రద్దు చేయాలని కోరగా నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నారా చంద్రబాబునాయుడు మొదటి సంతకం ద్వారా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాది పి.వి. కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తన కార్యాలయంలో మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.

నగరాన్ని పూర్తి స్థాయి శానిటేషన్‌తో

కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దాలి

-ఆహ్లాదకరంగా పచ్చదనంతో కూడిన పరిశుభ్రత నగరంగా సుందరీకరణ అవసరం
-శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :రాజమహేంద్రవరంను కాలుష్య రహిత నగరముగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ (శానిటేషన్) పక్కా ప్రణాళికతో నిర్వహించేలా కృషి చేయాలని రాజమండ్రి సిటీ నుంచి గెలుపొందిన శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నగరపాలకసంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో రాజమండ్రి నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న శానిటేషన్, డీసిల్టేషన్, షాగింగ్, స్ట్రెయింగ్ నిర్వహణ వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ కె దినేష్ కుమార్ తో కలిసి ఆయన భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ , నగరంలో ఎన్ని మౌలిక సదుపాయులు కల్పించినప్పటికీ పూర్తి స్థాయిలో మెరుగైన శానిటేషన్ పక్కాగా నిర్వహించలేకపోతే నగరానికి తగిన గుర్తింపు ఉండదన్నారు.రాజమహేంద్రవరం నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సక్రమంగా పారిశుద్ధ్య నిర్వహణ, డీసిల్టేషన్, ఫాగింగ్, స్ట్రేయింగ్ నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పక్కా ప్రణాళికతో నిర్వహిస్తు అమలు చేయాల్సి ఉందన్నారు.నగరంలో అనేక మాల్స్,పార్కు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఉన్నాయని ప్రతి రోజు వివిధ పనులకుసంబందించి వర్తక వ్యాపారస్తులు, సందర్శకులు బయట నుంచి కూడా వస్తుంటారన్నారు.వారికి రాజమహేంద్రవరం నగరం పచ్చదనంతో పరిశుభ్రంగా ఉందనేఆలోచనవచ్చేవిధంగా నగరాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిదంగా వాంబే గృహల పరిర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణను పక్కా సప్రణాళికతో అమలు చేయాలని ఆయన పలు సూచనలు చేసారు. ఆంధ్రప్రదేశ్ జనాబా 6 కోట్ల మందిని దృష్టిలో ఉంచుకొని రాబోయే గోదావరి పుష్కరాలకు వచ్చే యాత్రికుల కొరకు చక్కని ఏర్పాట్లను సమకూర్చడంలో నగరపాలక సంస్థ ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ఉండాలన్నారు. ఇందుకు సంబందించి ఇప్పటి నుంచి ఏర్పాట్లు చేసుకోవాలని సూచనలిచ్చారు. తక్కువ సమయంలో హడావిడిగా పనులు చేసేకంటే రెండు సంవత్సరాలు నుంచి అన్ని శాఖల సమన్వయంతో ప్రక్కా ప్రణాళికతో ఉంటే సమర్ధవంతంగా చేయగలమన్నారు. మున్సిపల్ కమీషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ కాలుష్యరహిత స్వచ్ఛమైన నగరంగా రాజమహేంద్రవరాన్ని తీర్చిదిద్దడంలో ప్రజాప్రతినిధు లు అందిస్తున్న పలుసూచనలు, సలహాలను ఆచరణలోనికి తీసుకొని అమలు చేస్తామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య, శానిటేషన్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ నగర ప్రజలతో గౌరవ మర్యాదలతో చక్కని సత్ప్రవర్తన కలిగివుండాలన్నారు. భారత ప్రభుత్వం , భారత కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం కింద ఏటా జాతీయ నగర రేటింగ్‌ను ప్రచురిస్తుందని, టాప్ 20 రేటింగ్‌లో ఆకుపచ్చ అత్యంత పరిశుభ్రమైన నగరంగా గుర్తిస్తారన్నారు.స్వచ్ఛసర్వేక్షణ్ 2023యొక్కతాజార్యాంకింగ్ ఇండోర్‌ను భారతదేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరంగా గుర్తించిందన్నారు. మన రాజమహేంద్రవరం నగరాన్ని కూడా ఆదిశగా అత్యంత పరిశుభ్రమైన నగరంగా అందరి సమిష్ట భాగస్వామ్యం, కృషితో తీర్చిదిద్దుదామన్నారు.

సమావేశంలో అదనపు కమీషనర్ పిఎం సత్యవేణి, యంహెచ్ఓ డా వి. వినూత్న, శానిటరీ సుపర్వైజర్ ఐ. శ్రీనివాస్, ఆర్ఎంసి అధికారులు శానిటరీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే

హామీలు నెరవేర్చిన చంద్రబాబు

-హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,మేజర్‌న్యూస్:ఓటుబ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజల జీవితలలో వెలుగులు నింపేందుకే ఐదు సంవత్సరాల పరిపాలన సాగుతుంది అనడానికి నిదర్శనం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు, సామాన్యులకు, విద్యార్థులకు, అందరికీ మేలు చేకూరే విధంగా ఆయన చేసిన ఐదు సంతకాలు అని జ్యోతుల నెహ్రూ జగ్గంపేట పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు. ముందుగా మొట్టమొదటి సంతకం మెగా డిఎస్సి పై పెట్టి 16 వేల పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగాపెట్టడంజరిగిందని రెండవ సంతకం ప్రజలందరినీ భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ రద్దు చేసే విధంగా పెట్టడం జరిగింది.మూడో సందర్భంగా సామాజికపెన్షన్లు 4000 రూపాయలు వృద్ధులకు వితంతువులకు, 6000 రూపాయలు దివ్యాంగులకు, 15వేల రూపాయలు మంచానికి పరిమితమైన వారికి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుని సంతకం పెట్టడం జరిగింది. నాలుగో నాలుగవ సంతకం అన్నా క్యాంటీన్ పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టేందుకు గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాన్ని మళ్లీ పునరుద్ధరించేందుకు పెట్టడం జరిగింది. ఐదవ సంతకం వృత్తివిద్యా నైపుణ్య శిక్షణ పథకం పై పెట్టడం జరిగింది. ఇదేవిధంగా ఐదు సంవత్సరాలు మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని పథకాలను అమలు చేయటమే కాకుండా రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దామని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మంచి అనుభవం కలిగిన వ్యక్తులతో పాటు యువతకు అవకాశం కల్పించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే మంత్రి వర్గాన్ని కుర్పు చేయడం జరిగిందని అన్నారు. తనకు మంత్రి పదవి కన్నా తన నియోజకవర్గానికి ఆయన ఇచ్చిననాలుగుహామీలువిద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల్లో జరిగిన అవినీతిని టిడిపి జనసేన బిజెపి నాయకుల కలయికతో కమిటీని వేసి నిజ నిర్ధారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చేస్తానని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాతం శెట్టి రవి, అన్నవరం రాము, గల్లా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తొలి అడుగులు చంద్రన్న చేసిన తొలి 5 సంతకాలు

- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు జగన్నాధపురం స్వగృహము నందు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగాకొండబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశంపార్టీఇచ్చినహామీలనుప్రజలకుఅందచేసే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటగా మెగా డీఎస్సీ జీవోపై తొలి సంతకం చేసి 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అదే విధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం, అన్న క్యాంటిన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ దస్త్రాలపై సంతకం చేయడం జరిగిందని, మోసపూరిత మాయమాటలతో అధికారంలోకి వచ్చిన గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి అధికార పగ్గాలను అందించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అడుగులు వేయడానికి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి అఖండ విజయాన్ని అందజేయడం జరిగిందని, టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆమోదయోగ్యమైన పరిపాలన అందిస్తుందని తెలిపారు. పెన్షన్ దారులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, యుటిఎఫ్ సభ్యులు, తదితరులు కొండబాబుకి స్వీట్స్ అంద చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, లీగల్ సెల్ సభ్యులు, యుటిఎఫ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్త దాన సేవలలో అగ్రస్థానంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు

కాకినాడ,మేజర్‌న్యూస్ : తలసీమియా వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సేవా కేంద్రం ద్వారా మరియు ఆపదలో ఉన్న వారికి సేవలను అందచే యడంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఎల్లప్పుడూ ముందు ందని ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భముగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అడిషనల్ డిఎం & హెచ్ఓ డా. రమేష్ కొనియాడారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భముగా రెడ్ క్రాస్ భవన్‌లో కోస్ట్‌గార్డ్ సెట్‌రాజ్ మరియు శ్యామ్ ఇనిస్టిట్యూట్ వారిచే ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరాన్ని కోస్ట్ గార్డ్ కమాండెంట్ శ్రీ టి.ఆర్.కె. రావు ప్రారంభించి రక్త దానం చేసారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో అత్యధికంగా రక్తదానాన్ని నిర్వహించి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు సహకరించిన కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, ఆదిత్య విద్యా సంస్థలు, వికాస, దొంతమూరు యూత్, పద్మ పూజిత ఫైనాన్స్, శ్రీ జె.అరవింద్, శ్రీ అజర్ మొహిద్దీన్ లను ఘనంగా సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు మాట్లాడుతూ తలసీమియా వ్యాధిగ్రస్తులకు, ఆపదలో ఉన్నవారికి సేవలు అందించుటకు సహకరిస్తున్న వారందరికీ రెడ్ క్రాస్ తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో సెట్‌రాజ్ సీఈవో మూర్తి, వికాస పీడీ లచ్చారావు, రెడ్ క్రాస్ కార్యదర్శి కే.శివకుమార్ పాల్గొన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయకపోతే నోటీసులు

- ఇంజనీర్లు పనితీరుపై ఐటీడీఏ పీవో అసంతృప్తి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సరిగా చేయని ఇంజనీరింగ్ అధికారులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతం పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనులన్నీ సక్రమంగా సకాలంలో పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లతో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్ విభాగం ద్వారా చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి వీడియో కాన్ఫరెన్స్,సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనులన్నీ గడువులోగా పూర్తిచేయాలన్నారు. ప్రారంభించిన పనులు ఈ స్టేజిలో ఉన్నాయో మండలాలవారీగా ఆయన ఆరా తీశారు. పనులు సరిగా చేయని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పనులు జరిగే ప్రాంతాలకు వెళ్లి ఆయా పనులకు సంబంధించి వీడియోలు, ఫోటోలు తీసి సమర్పించాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బర్త్ వెయిటింగ్ హాల్ మంజూరైన వాటినిటెండర్లు పిలవాలని ఆయన ఆదేశించారు. రోడ్లు, వంతెనలు మంజూరై పనులు ప్రారంభించినవి ఏ స్టేజిలో ఉన్నాయో ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారుల నివాస గృహాలు, సిబ్బంది నివాస గృహాలు సకాలంలో పనులు పూర్తిచేయాలన్నారు. బోదులూరు, గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పనులు ఏ దశలో ఉన్నవి ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలం ఇజ్జులూరు గ్రామం నేషనల్ పార్క్‌లో ఉన్నందున వాటి గురించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలుకు సంబంధించి సిబ్బంది నివాస గృహాలు సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలన్నారు.

గంగవరం,అడ్డతీగల మండలాల్లో గోకులం ద్వారా ఏర్పాటు చేయుచున్న పశువుల షెడ్లు పనులపై ఆయన ఆరా తీసారు. ఏజెన్సీలో కొన్ని పనులకు జియో టాగింగ్ ఏర్పాటు చేసి పనులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్‌రాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య పాల్గొన్నారు. అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిఈలు నాగరాజు, గౌతమి,ఏఈలుసత్యనారాయణ,భాను, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

-డాక్టర్ అడ్డాల సత్యనారాయణ

కాకినాడ, మేజర్ న్యూస్ :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రక్త దానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశా లకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోటరీ బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలవండి అని పిలుపునిచ్చారు.18 సంవత్సరాలు నిండిన యువ స్త్రీ పురుషుల నుండి 65 సం.ల వయో వృద్ధుల వరకు వైద్య పరిక్షల అనంతరం రక్త దానానికి అర్హులు అని అన్నారు.ఈ రక్తదాన శిబిరానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు, అధ్యాపకులు, చీఫ్ లైబ్రరీన్ డాక్టర్ ఎస్వీఆర్ ప్రభాకర్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లతో పాటు అందరినీ జగన్ మోసం చేశారు

- ఇది ప్రజా విజయం
- ఎమ్మెల్యే వనమాడి వెల్లడి

కాకినాడ,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతోపాటు ప్రజలందరినీ వైసీపీ జగన్ ప్రభుత్వం మోసం చేసిందని అందువల్ల ఆ పార్టీకి ప్రజలు ఘోరమైన తీర్పు ఇచ్చి ప్రతిపక్ష పాత్ర లేకుండా చేశారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. శుక్రవారం స్థానిక జగన్నాధపురంలోని వనమాడి స్వగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారులకు వస్తే ఏమి చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకమైన మేనిఫెస్టో విడుదల చేసి దానిని నెరవేర్చారన్నారు. అందుకు అనుగుణంగా ఐదు అంశాలపై సంతకాలుచేసి ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. డీఎస్సీ నిర్వహణ, భూహక్కు చట్టం రద్దు, సామాజిక పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల తిరిగి పునరుద్ధరణ, ప్రతిభ పాట వాలు పెంపు వంటి ఐదు అంశాలపై చంద్రబాబు తొలి సంతకాలు చేసి హామీలు నిలుపుకున్నారన్నారు. అధిక శాతం మంది వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించి వాళ్ళ కుటుంబాలను వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పాలుచేశారని వారికి న్యాయం కోసం ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు.కాకినాడలో 2014లో కాకినాడను స్మార్ట్ సిటీ చేసామని రెండేళ్ల పాటు ఆ నిధులతో టీడీపీ ప్రభుత్వం సద్వినియోగ పరిచినదని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడ గొంగళి అక్కడే అన్నట్టుగా అభివృద్ధి కుంటుపడేలాగా తయారు చేసిందన్నారు. కాకినాడ నగర అభివృద్ధి కోసం తాను ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేశానని ఆ అభివృద్ధి కోసం ప్రయత్నిస్తానని కొండబాబు చెప్పారు. ఇది కాకినాడ ప్రజలు విజయమని, వారికే అంకితమిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలు అమలుచేసిప్రజామన్ననలను పొందుతుందని ఆయన హామీ ఇచ్చారు.కొండబాబుతో పాటు కాకినాడ సిటీ టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు, యువత, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు,వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహి ంచా రు. ఈ కార్యక్రమంలో వేదపం డితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి.శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆనందరావుకు సర్పంచ్ శ్రీనివాస్ శుభాకాంక్షలు

అల్లవరం,మేజర్ న్యూస్ : అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులుఅయితాబత్తుల ఆనందరావుని యెం ట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ మర్యా దపూర్వకంగా కలిసి దుశ్శాలువా, పూలదండతో సత్కరించిశుభాకాంక్షలుతెలియజేసారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సిబ్బంది పెద్దిరాజు వేమలరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మొదటిసారి ఫిజియోథెరపీ ఆన్‌లైన్ జాబ్ మేళా

కరప, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా కరప మండలం స్థానిక పెనుగుదురులోని కాకినాడ సిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నందు కళాశాల సెక్రటరీ శివశిరీష మరియు డైరెక్టర్ భరత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఇపి ఐ సోర్స్ ప్రవేటు లిమిటెడ్ చెన్నై వారు ఫిజియోథెరపీ విద్యార్థులకు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్ జాబ్ మేళా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జాబ్ మేళాకి విద్యార్థులనుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. సుమరు 120 మంది ఫిజియోథెరపీ విద్యార్థులు పాల్గొన్నారని, ఫిజియోథెరపీ జాబ్ మేళా జరగటం జిల్లాలో ఇదే ప్రథమమని, అది తమ కాలేజీలో జరగటం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కలిపిస్తామని, ఎంపీకైన విద్యార్థులకు చక్కని వేతనంతో చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాల్లో ఉద్యోగం లబిస్తుందని తేలిపారు.

మొదటి సంతకంతోనే అయిదు హామీలు అమలు

- సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం
- దొంతు మంగేశ్వరరావు

ఎటపాక, మేజర్ న్యూస్ : ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మొదటి సంతకంతోనే అయిదు హామీలను ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదని ఎటపాక వైస్ యంపిపి దొంతు మంగేశ్వరరావు అన్నారు. నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి అలాగే నూతన మంత్రివర్గానికి పత్రిక ముఖంగా ఆయన శుభకాంక్షలు తెలియజేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలకు తొలుతగా నిరుద్యోగ యువతను ఆదుకునే విధంగా మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి 16 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం అంటే నాడు-నేడు పేరుతో రంగులు వేసి జగన్ సర్కార్ లా దోచుకోవడం కాదని, వారికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమని వివరించారు. ప్రజల ఆస్తులు దోచుకోవడానికి జగన్ వేసిన పక్కా ప్లాన్ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ రెండో సంతకం చేయడం చంద్రబాబు ప్రజల ఆస్తులను కాపాడటమేనని ఆయన తెలిపారు. మూడు వేల పెన్షన్ ఇస్తానని అవ్వాతాతలను మోసం చేసి వెయ్యి రూపాయలు పెంచడానికి అయిదేళ్ళు సమయం తీసుకున్న జగన్ పాలన కాదని, ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ని 4 వేలు చేస్తూ మూడో సంతకం చేశారని అన్నారు. "హామీ ఇచ్చిన మేరకు ఏప్రియల్ నెల నుండి వెయ్యి రూపాయాలు పెంచి వచ్చే జూలై నెలలో ఏడు వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2019 లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి, పేదోడి కడుపు మీద కొట్టి జగన్ వారి ఉసురు పోసుకున్నారని, మరలా పేదలకు 5 రూపాయలకే కడుపు నింపేందుకు అన్నాక్యాంటీన్ లను పునరుద్ధరణ చేస్తూ నాలుగో సంతకం చేసిన చంద్రబాబునాయుడు పేదల పాలిట దేవుడయ్యాడని ఆయన తెలుపారు. స్కిల్ సెన్సెస్‌పై అయిదవ సంతకం చేసి దానికి అనుగుణంగా పరిశ్రమలు తెచ్చేందుకు పాటుపడుతున్నారని అన్నారు. జగన్ పాలన అయిదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, దాన్ని చక్కదిద్దేందుకు అహర్నిశలు కష్టపడాల్సిన భాద్యత తమ ప్రభుత్వంపై ఉందని దొంతు మంగేశ్వరరావు వివరంచారు. మోసాలు, అవినీతి, అక్రమాలతో అయిదేళ్ల పాలనతో జగన్ పై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కారని, దానికి నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలని అన్నారు. గత అయిదేళ్లలో రంపచోడవరం నియోజకవర్గంలో ఇసుక, మట్టి దోపిడీ, అవినీతి అరాచకాలు, భూకబ్జాలు పేట్రేగిపోయాయని, విచ్చలవిడిగా గంజాయిని అరికట్టాలనే కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీని ప్రజానీకం అందించిందని, అందుకు తగ్గట్టుగా నీతివంతమైన ప్రజాపాలన పేద ప్రజలందరికీ అందుతుందని ఆయన అన్నారు.

కష్ట కాలంలో పార్టీలో విజయధుంధుభి మోగించిన జనసేన కార్యకర్తలు

కూనవరం, మేజర్ న్యూస్ : విలీన మండలాలలో ఒకటైన కూనవరం మండలంలో జనసేన పార్టీని స్థాపించి 10 సంవత్సరాల నుండి కార్యకర్తలను కాపాడుకుంటూ ఎన్నికలలో నిలబడి ప్రధాన పార్టీలతో దీటుగా కూనవరం మండలంలో జనసేన పార్టీ తయారయింది. కూనవరం మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పదవిని ఆనాటి ప్రతిపక్షాలతో కలిసి సాధించింది. అదేవిధంగా మేజర్ పంచాయతీలో కూనవరం తాత్కాలిక సర్పంచిగా జనసేన అభ్యర్థి మల్లంపల్లి హేమంత్, విజయం సాధించటం విశేషం. అదేవిధంగా కూనవరం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు బండారు సాంబశివరావు ఎన్నిక కావడం మండలంలో జనసేన పార్టీ నరేంద్ర నాయకత్వాన బలపడే అవకాశాలు ఉన్నాయి గిరిజన మండలాల్లో గిరిజన యువత జనసేన వైపు మొగ్గు చూపుతున్నారు.

విజయోత్సవ సంబరాలు

కొవ్వూరు, మేజర్న్యూస్ : కొవ్వూరు బార్ అసోసియేషన్, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శు క్రవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యాలయం దగ్గర నుంచి న్యాయవాదులు, టిడిపి కార్యాలయం నుంచి ఆ పార్టీ నాయకులు పట్టణంలోని విజయ విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అక్కడ ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాగంటి చలపతిరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయవాదులకు కొవ్వూరు సభలో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకం చేశారన్నారు. అదేవిధంగా తాము ఎంతో కాలం ఈ చట్టం రద్దు కోసం నిరాహార దీక్షలు చేసిన జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టగానే మెగాడిఎస్సిపై మొదటి సంతకం తో పాటు ఐదు సంతకాలు చేసి తన నిజాయితీని నిరూపించుకున్నారన్నారు. అనంతరం న్యాయవాదులు టిడిపి నాయకులు భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ చౌదరి, కంట మని రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు పాలడుగుల లక్ష్మణరావు, తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులతో పాటు బార్ అసోసియేషన్ కార్యదర్శి తక్కెళ్ళ చిట్టిబాబు,బొబ్బ భారతి, కోడూరి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

అబద్దాలను వల్లేవేస్తున్న రాక్ యాజమాన్యం
-సిఐటియు జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాక్ సిరామిక్స్ యాజమాన్యం జెసిఎల్ కార్యాలయంలో జాయింట్ మీటింగ్ లో అబద్దాలను వల్లే వేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్ విమర్శించారు. రాక్ సిరామిక్స్ కంపెనీ గేటు ముందు 5వ రోజు కార్మికులు విరసన కొనసాగించారు. ఈ నిరసనను ఉద్దేశించి క్రాంతి కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాక్ యాజమాన్యం రోజుకో అబద్దం, పూటకో మాట మార్చుతూ కార్మిక శాఖ కార్యాలయంలో అబద్దాలాడుతుందని విమర్శించారు. నష్టాలు వస్తున్నాయనే పేరుతో కార్మికులను బయటకు గెంటేయాలని ఆలోచన చాలా దుర్మార్గమైనదని అన్నారు. రాక్ సిరామిక్స్ కి నష్టాలు రావడం లేదని, మరింత ఎక్కువ లాభాలు సంపాదించుకోవడానికే కార్మికులను తొలగిస్తున్నారని విమర్శించారు. అబద్దాలు ఆడడం మానుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు,అర్జున్ రావు,మూర్తి, సత్యనారాయణ,చంద్రన్న,ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాలు బాగుంటే ఉత్సాహంగా పనిచేయవచ్చు-జిల్లా ఎస్పీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : మనం పని చేసే ప్రదేశాలు బాగుంటే మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు వీలుంటుందని కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. సామర్లకోటలో ఆధునికరించిన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ఎస్పీ ఆర్థిక సహకారం అందించిన జె.పి. కన్స్ట్రక్షన్స్ అధినేత ప్రభాకర్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందరజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు కష్టం వస్తే పోలీస్ స్టేషన్‌కు వస్తారని, అటువంటి స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆ వాతావరణం సుందరంగా ఉంటే మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు వీలుంటుందని అన్నారు. స్టేషన్ ఆధునికరణకు ప్రత్యేకంగా కృషి చేసినసీఐసురేష్‌మరియు సిబ్బందిని ఎస్పీ అభినందిం చారు. అంతకుముందు స్టేషన్ కు చేరుకున్న ఎస్పీ కి సిబ్బంది డిఎస్పీ లతాకుమారి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆధునికరించిన స్టేషన్ ను ఎస్పీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ సీఏ అంకబాబు, సామర్లకోట ఎస్సై లు మూర్తి, మౌనిక, సతీష్, ఎ. ఎస్సై రత్నం, సింహాద్రి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పని చేయాలి
-ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి,మేజర్న్యూస్ : అనపర్తి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యేనల్లమిల్లి రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గ నాలుగు మండలాల ఎండిఓలు,ఈ ఓలు, పంచాయతీరాజ్‌డిపార్ట్మెంట్‌ఉద్యోగస్తులు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నియోజకవర్గ ఉద్యోగస్తులతో నిర్వహించిన తొలి సమావేశం ఇదే. నియోజకవర్గ ఉద్యోగస్తులు, ఇతర రాజకీయ నాయకులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వార్తలుగా పని చేయాలని అన్నారు. నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి, గొల్లల మామిడాడ వంటి పెద్ద పంచాయతీలలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ మీ అందరి సహాయ సహకారతో పరిష్కరించాలని అన్నారు. ఏ ఉద్యోగపైన కక్ష సాధింపు చర్యలు చేపట్టడం జరగదని, కానీ గతంలో కొంతమంది ఉద్యోగులు తమ పరిమితికి మించి, రూల్స్ అతిక్రమించి వ్యవహరించడం జరిగిందని అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవకులమని, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగాపనిచేయాలనిఅన్నారు. నియోజక వర్గ నాలుగు మండలాల్లోని ఆయా పంచాయతీలు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటన్నింటినీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రభుత్వ పథకాలు, సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉద్యోగస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు,ఎన్డీఏనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

'నా మొక్క నా శ్వాస' కార్యక్రమానికి ఉమర్ అలీషా శ్రీకారం

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా తమ ట్రస్టు ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వినూత్న రీతిలో ప్రతి ఇంటి దగ్గర జరిగే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిందిగా డాక్టర్ ఉమర్ ఆలీషా పిలిపిచ్చారు. తొలి విడతగా పిఠాపురంలో పర్యావరణ పరిరక్షణ కొరకు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. ఉమర్ ఆలీషా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ర్యాలీని జెండా ఊపి శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉమర్ అలీషా మాట్లాడుతూ నా మొక్క నా శ్వాస అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ దగ్గర మొక్కలను నాటి తద్వారా వచ్చిన ఫలపుష్పాలను భగవంతుని సన్నిధానంలో సమర్పించుకొని ఆ ప్రసాదమును స్వీకరించుట ద్వారా భగవంతుని కృప మనపై ప్రసరింపబడుతుందన్నారు. ఆ మొక్కల ద్వారా ఆక్సిజను మనకు లభిస్తుందని, భూ వాతావరణం చల్లబడుతుందని,. తద్వారా అనేక రకాలైన అనారోగ్య సమస్యలు పరిష్కరింపబడతాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ ట్రస్ట్ ద్వారా అనేక ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహింపబడుచున్నాయని కావున ప్రతి ఒక్కరు నా మొక్క నా శ్వాస అనే భావంతో ఈ యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని పిలుపుచ్చారు.ఈ కార్యక్రమంలో అహమ్మదలీషా, మహబూబ్ పాషా, హుస్సేనషా, కబీర్షా, ఆర్.కె.శివరామకృష్ణన్, రేకా ప్రకాష్, సానబోయిన కృష్ణకుమార్, మరియు పీఠం సభ్యులు పాల్గొని కార్యక్రమమును జయప్రదంగా నిర్వహించారు.

పి.హరికుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.హరికుమార్ సిద్ధాంత వ్యాసం "ఏ స్టడీ ఆన్ కస్టమర్ బయింగ్ బిహేవియర్ టువార్డ్స్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీస్ (విత్ రిఫరెన్స్ టు కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్)" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కామర్స్ విభాగంలో లభించినది. పి.హరికుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ హెచ్ఎస్ఎస్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.పి.విజయకుమార్ మరియు జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఒకేసారి ఐదు హామీలపై సంతకం చేసిన ఘనత చరిత్రలో చంద్రబాబుకే దక్కుతుంది
- ఎమ్మెల్యే శిరీష దేవి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే ఇచ్చిన హామీల్లో తొలి తగా ఐదు హామీలపై సంతకం చేయడం చరిత్రలో చంద్రబాబుకే దక్కుతుందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి అన్నారు. శుక్రవారం డివిజన్లోని రాజవొమ్మంగిలో సమావేశం నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు.టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడ్డారని తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని, అలానే పేదలకు పింఛన్లు పెంపు, అన్న క్యాంటీన్లు ప్రారంభం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, స్కిల్ డెవలప్మెంట్ చేయటం ఈ ఐదు ఫైల్స్ మీద సంతకాలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. దీంతో నిరుద్యోగుల్లో ఉత్సాహం, అన్న క్యాంటీన్ వల్ల ఐదు రూపాయలకే భోజనం దీంతో పేదల కంటిలో వెలుగు, అవ్వ తాతలకు భరోసా నాలుగు వేలకు పెంపు, వికలాంగులకు 6000, నిరుద్యోగ యువతకు స్కిల్స్ మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ మండలాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు, అవ్వా తాతలతో మాట్లాడించడం జరిగింది. తొలి తగ శిరీష దేవిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. రైతు భరోసా కేంద్రం వద్ద సబ్సిడీపై వరి విత్తనాలు గిరిజన రైతులకు అందజేయడం జరిగింది. ఎన్నడు లేని విధంగా మన ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు సకాలంలో విత్తనాలు అందజేయడం జరిగిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎంపీడీవో యాదగిరి శ్వరరావు, పంచాయతీ సిబ్బంది, మండల స్థాయి అధికారులు ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా మండలానికి విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన అధ్యక్షులు మఠం భాస్కర్,మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, ప్రధాన కార్యదర్శి కేశవ్, గణజాల తాతారావు,జనసేనఅధ్యక్షులు మూర్తి,అంకం రవికుమార్, మధు,శ్రీను,గోపి, సావిత్రి,నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయడం సాహసోపేతమైన నిర్ణయం
-రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : భూ హక్కు చట్టాన్ని రద్దు చేయడం సాహసోపేతమైన నిర్ణయం అని రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. ఏపీ భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాజమండ్రి బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సీఎంకు కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పెల్లూరి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు వీరేంద్రనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కమిటీ సభ్యులందరితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు, ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ గత ప్రభుత్వం తీసుకున్న భూ హక్కు చట్టాన్ని సీఎం చంద్రబాబు రద్దు చేయడం హర్షనీయమన్నారు. ఈ చట్టం రద్దు కోసం సుమారు 112 రోజులపాటు రాష్ట్రంలోని న్యాయవాదులంతా ఒకే త్రాటిపై ఉద్యమం చేపట్టామని, ఆ ఉద్యమ ఫలితమే నేడు సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అన్నారు. ఇదే రీతిలో రాష్ట్రంలోని న్యాయవాదులంతా ప్రజా సమస్యల పైన, దేశ భవిష్యత్తు పైన ఆలోచిస్తూ మరింత ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కర్ర హనుమంతరావు, సహ కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి కాశి శ్రీనివాసరావు, లేడీ రిప్రజెంటేటివ్ కొండేటి వరలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ బీర అరుణ్ కుమార్, న్యాయవాదులు నరసింగ శ్రీనివాస్, నామన సీతారాం, కొత్తూరు ఆనంద్ కుమార్, సింగ్ సురేంద్ర ప్రసాద్, నామా సత్యనారాయణ, కనక లింగేశ్వరరావు, సిరిపురపు నాగేశ్వరరావు, నరాల రమణమూర్తి, పాండురంగారావు, ఎంవి రాఘవరెడ్డి, ఎంవి దుర్గాప్రసాద్, వాణి బాల, పి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిభిరం ఏర్పాటు అభినందనీయం
- జిల్లా జడ్జి పి.కమలాదేవి - రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం
- పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొని రక్తదానం

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సకాలంతో రక్తం అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు రోటరీ క్లబ్లు బ్లడ్ క్యాంప్లను నిర్వహించి, రక్తం అందించేందుకు ముందుకు రావాడం అభినందనీయం అని జిల్లా జడ్జి పి.కమలాదేవి పేర్కొన్నారు. కాకినాడ సినిమారోడ్ కల్పన సెంటర్ వద్దగల సూర్యకళా మందిరంలో కాకినాడలోగల అన్ని రోటరీ క్లబ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు నరహరిశెట్టి రవికృష్ణ అధ్యక్షత వహించగా డిస్ట్రిక్ట్ జడ్జిలు పి.కమలాదేవి, ఎం.హరినారాయణ, నికిత ఆర్. వరోరా, ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి కె.శ్రీదేవి విశిష్ట అతిథులు గాను రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు లక్కరాజు సత్యనారాయణ్, డా॥ ఎస్.వి.ఎస్.రావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి మెగా రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొని రక్తదానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.కమలాదేవి మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులకు సకాలంలో రక్తం అందించేందుకు కాకినాడలోని అన్ని రోటరీ క్లబ్లు ముందుకు వచ్చి, మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు నరహరిశెట్టి రవికృష్ణ మాట్లాడుతూ వేసవి కారణంగా బ్లడ్ క్యాంపులు లేక బ్లడ్ బ్యాంక్‌లో రక్తం కొరత ఏర్పడిందని, దానిని అధిగమించేందుకు కాకినాడలోని అన్ని రోటరీ క్లబ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసామన్నారు. బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రోటరీ, రెడ్ క్రాస్ వంటి బ్లడ్ బ్యాంక్‌లలో మాత్రమే స్వచ్ఛమైన రక్తం దొరుకుతుందన్నారు. అనంతరం అతిథులు రక్తదాన శిభిరం ప్రారంభించగా రోటరీ కాకినాడ సెంట్రల్ అధ్యక్షులు ఎం. విద్యాసాగర్, రోటరీ బ్లడ్ బ్యాంక్ సెక్రటరీ చార్మినార్ వర్మ, కేబుల్ ఆపరేటర్ వెంకట్రావు తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేసారు. అలాగే రోటరీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛంద రక్తదానం చేసారు. రక్తదానం చేసిన వారికి రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్స్ ప్రెసిడెంట్‌లు గోపు కాశీ విశ్వనాద్, నరహరిశెట్టి రవికృష్ణ, విద్యాసాగర్, దొడ్డి వీరేంద్ర, డా॥ అవినాష్, అజయ్, సెక్రటరీలు అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, వెంకట్, చందు, నాయక్, కృష్ణ, శేఖర్, పెద్ద సంఖ్యలో రోటరీ సభ్యులు, స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు.

జి.వి.హిందుమతికి
జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.వి.హిందుమతి సిద్ధాంత వ్యాసం "లైట్ వెయిట్ సెషన్ కీ జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ నెట్‌వర్క్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. జి.వి.హిందుమతి తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్&ఎస్ఇ విభాగం ప్రొఫెసర్ డా.డి.లలితా భాస్కరి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన టిడిపి నాయకులు

సామర్లకోట, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా సామర్లకోట పుర ప్రజలకు మున్సిపల్ కుళాయిలు ద్వారా సరఫరా చేస్తున్న త్రాగునీరు పసరు రంగు, దుర్వాసన వస్తున్న విషయం విదితమే. కాగా మాజీ మున్సిపల్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ టీడీపీ అధ్యక్షులు అడబాల కుమార స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జె.రామరావుతో కలిసి టీడీపీ నాయకులు శుక్రవారం ఫిల్టర్ బెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలు ఏ విధంగా ఫిల్టర్ అవుతున్నాయి పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సురక్షితమైన మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్ బలుసు వాసు..నాయకులు వల్లూరి దొరబాబు, కాళ్ళ రవీంద్ర. మెండెం సర్రయ్య, పడాల వీరబాబు,శెట్టిబత్తుల దుర్గ,పప్పుల వీరబాబు,వాడపర్తి వీరభద్ర రావు,కాపవరపు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న పాలనలో రానున్న ఐదేళ్ళ స్వర్ణయుగమే

- ఐదు సంతకాలతో రాష్ట్ర ప్రజలకు ,యువతకు భద్రత, భరోసా

- నియోజకవర్గకో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ మ్మెల్యే అనంత లక్ష్మి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి ఐదు సంతకాలతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, వృద్దులు, వితంతువులు, వికలాంగులకు, నిరుపేదలకు భద్రత, భరోసా కల్పించారని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటిన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైల్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతకాలు చేసిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ వలసపాకల గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి నివాసంలో పార్టీ శ్రేణులు, నియోజక వర్గంలోని ఐదు అంశాలకు సంబంధించి లబ్ధి పొందబోయే లబ్ధిదారులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ముఖ్యమైన ఫైళ్లపై సంతకాలు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు భద్రత, భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 16,347 టీచర్ల పోస్టుల భర్తీకై డిఎస్సీని నిర్వహించే ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. డిఎస్సీ నిర్వహిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయిందన్నారు. ప్రజల ఆస్తులకు అభద్రతను కల్పించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి రెండో సంతకాన్ని చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలకు వారి ఆస్తులపై పూర్తి భద్రత, భరోసా కల్పించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత పథకం క్రింద వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి నెల ఇచ్చే ఫించనును కూడా రూ.3 వేల నుండి 4 వేలకు పెంచే ఫైల్ పై ముఖ్యమంత్రి మూడో సంతకం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ మాసం నుండే ఈ పెంపును వర్తింప చేస్తూ ఏప్రిల్, మే , జూన్ మాసాలకు చెందిన రూ.3 వేలను కలుపుకుని జూలై మాసంలో మొత్తం రూ.7 వేలను వృద్దాప్యపు ఫించనుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. వికలాంగులకు అయితే ప్రస్తుతం ఇచ్చే రూ.3 వేలను రూ.6 వేలకు పెంచడం జరింగిందన్నారు. జూలై 1 నుండి ఇళ్ల వద్దే ఫించన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను పునరుద్దరిస్తూ ముఖ్యమంత్రి నాలుగో సంతకం చేయడం జరిగిందన్నారు. ఉదయం టిఫిన్ రూ.5లకు, మధ్యాహ్న భోజనం రూ.5లకు మరియు రాత్రి భోజనం రూ.5 లకు అందజేయడం జరుగుతుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలుపర్చిన అమ్మ క్యాంటీన్లను నూతనంగా వచ్చిన ప్రభుత్వం కొనసాగిస్తుంటే మన రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేసిందని విమర్శించారు. అదే విధంగా నిరుద్యోగ యువత అభిరుచికి అనుగుణంగా వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉద్యోగ, ఉపాధి అవకాశలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో స్కిల్ సెన్సస్ పథకాన్ని అమలు పర్చే ఫైల్ పై ముఖ్యమంత్రి ఐదో సంతకం చేసి నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీపై మంచి భరోసాతో పెద్ద ఎత్తున ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. ప్రజల తమ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని ఏమాత్రము ఒమ్ము చేయకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఫించనును రూ.2 వేల నుండి రూ.3 వేలకు పెంచుతామని, పెంచిన రూ.1,000 లకు సొమ్మును విడతలు వారీగా ఐదు ఏళ్లలో పెంచగా తమ ప్రభుత్వం ఒకేసారి రూ.1,000 ను పెంచడమే కాకుండా ఏప్రిల్ నుండి అమల్లోకి తేవడం జరిగిందన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వంలోనే తగు న్యాయం చేస్తారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు అన్నారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు జగ్గంపేట ఏపీ ఎన్జీ జిఓ యూనిట్ అధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు ట్రెజరర్ పి ప్రభాకర్ యూనిట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే అనంతరం జ్యోతుల నవీన్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను గత ప్రభుత్వం వేధింపులు గురిచేసిందని అన్నారు. అలాగే ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, ఎపిజిఎల్ఎస్ సొమ్ములను ఇంతవరకు చెల్లించిన పాపను పోలేదని అన్నారు. సంఘ నాయకులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ కనీసం స్పందించకపోగా వేధింపులకు గురి చేసిందని అన్నారు. ఇటువంటి పాలన ప్రజలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగలు విసిగిపోయి చర్మ గీతం పాడిందని తెలిపారు టిడిపి ప్రభుత్వంలో అనేక సమస్యలను పరిష్కరించిందని తెలిపారు. అలాగే గతంలో 43% ఫిట్మెంట్ పిఆర్సి ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు తగు న్యాయం చేసిందని తెలిపారు. వైయస్సార్ ప్రభుత్వంలో రివర్స్ పి ఆర్ సి హెచ్ ఉద్యోగులకు అన్యాయం చేసిందని వెల్లడించారు . లోటు బడ్జెట్ లో కూడా మెరుగైన పిఆర్సి ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని తెలిపారు ఇప్పుడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మెరుగైన పిఆర్సి ఇచ్చి ఉద్యోగాల ఉద్యోగస్తుల సమస్యలను తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను చాలా విధాలుగా వేధింపులకు గురిచేస్తూ ఉద్యోగం చేసే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట యూనిట్ సభ్యులు అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్ సునీల్ కుమార్ వర్మ వైస్ ప్రెసిడెంట్ బత్తుల పుష్పరాజు సిహెచ్ ప్రపూల్ కుమార్ జాయింట్ సెక్రెటరీ ఎల్ నాగేశ్వరరావుకే రాజారత్నం ఎం సురేష్ పి రోజా మేరీ పాల్గొన్నారు.

నెహ్రూకి అభినందనలు తెలసిన కాపు సంఘం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక శాసనసభ్యులుగా నాల్గవ సారి అత్యధిక మెజారిటీతో గెలిపించిన జ్యోతుల నెహ్రూను , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్‌ను కాపు సంక్షేమ సంఘంతరపున మర్యాద పూర్వకంగా నాయకులు కలసితమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూకూటమి అభ్యర్థిగా నెహ్రూ గెలిపే 'ప్రగతికి పిలుపని' నియోజకవర్గ అభివృద్ధి ఇకపై పరుగులు పెడుతుందని, వారి సామర్థ్యం నాయకత్వం పట్ల పూర్తి నమ్మకంతో ప్రజలు నియోజకవర్గ చరిత్రలో ఎవ్వరికీ రాని భారీ మెజారిటీతో ఇచ్చిగెలిపించారని తెలిపారు.

అభినందనలు తెలపిన వారిలో మారిశెట్టి భద్రం, మారిశెట్టి రాధ, దవులూరి ఈశ్వర రావు, బండారు రాజా, తులా నరసింహారావు, తులా రాము తోలేటి సూర్య నారాయణ, తోట బుచ్చిరాజు, కురిమెల్ల నాగేశ్వరరావు, సూరపు రెడ్డి విష్ణువు, పుర్రే సూరన్న , అంగజాల బ్రహ్మజీ,మంచాలమల్లేశ్వరరావు,జాజుల అచ్యుతేశ్వర రావు,గోన చక్రరావు, ఇళ్ల బుద్దాజీ, పి.రామలింగేశ్వరరావు, మారిశెట్టి సత్తిబాబు, విస్సాకోటి త్రిమూర్తులు,పేకేటి పెద్దకాపు, మండపాక రాంబాబు, ముకుంద దుర్గా రావు, రాజనాల లక్ష్మణ రావు, లక్కాకుల శ్రీను మొదలైన కాపు నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా

పిఠాపురంమేజర్న్యూస్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. పీఠం ద్వారా నిర్వహిస్తున్న నా మొక్క నా శ్వాస అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ర్యాలీని జెండా ఊపిప్రారంభించారు. ఈసందర్భంగా సద్గురువర్యులు మాట్లాడుతూ... నా మొక్కనాశ్వాస అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ దగ్గర మొక్కలను నాటి తద్వారా వచ్చిన ఫలపుష్పాలను భగవంతుని సన్నిధానంలో సమర్పించుకొని, ఆ ప్రసాదమును స్వీకరించుట ద్వారా భగవంతుని కృప మనపై ప్రసరింపబడుతుందని,ఆమొక్కల ద్వారా ఆక్సిజన్ మనకు లభిస్తుందని, భూ వాతావరణం చల్లబడుతుందని, తద్వారా అనేక రకాలైన అనారోగ్య సమస్యలు పరిష్కరింపబడతాయన్నారు. ఉభయ రాష్ట్రాలలో ఈ ట్రస్ట్ ద్వారా అనేక ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహింపబడుచున్నాయని, కాబట్టి ప్రతి ఒక్కరు నా మొక్క నా శ్వాస అనే భావంతో ఈయజ్ఞంలో భాగస్వామ్యం కావాలని కోరుచున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అహమ్మదలీషా, మహబూబ్బాషా, హుస్సేనషా, కబీర్షా,ఆర్.కె.శివరామకృష్ణన్,రేకాప్రకాష్,సానబోయిన కృష్ణ కుమార్, అల్లవరపు నగేష్, మరియు పీఠం సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

కాకినాడ,మేజర్న్యూస్ : రక్తం అవసరమయ్యే ప్రతి ఒక్కరికి రక్తం అందించి ప్రాణాలు నిలిపే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని డాక్టర్ బొండా సూర్యా రావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం అనేది ఎంత విలువయిందో, ఆ రక్తాన్ని దానం చేస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్న రక్తదాతల విలువను గుర్తించడమే ప్రపంచ రక్త దాతల దినోత్సవ లక్ష్యమని అన్నారు. శాస్త్ర సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధి చెందినా మనం సొంతంగా రక్తాన్ని తయారయ్యే విధానాన్ని కనిపెట్టలేదని అన్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినా, శస్త్ర చికిత్స సమయంలో, తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరమని అన్నారు. 18- 60 మధ్య వయస్సు ఉన్నవారు శారీరక, మానసికంగా బలంగా ఉంటే రక్తదానం చేయవచ్చని అన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే పురుషులైతే మూడు నెలలు, మహిళలైతే నాలుగు నెలలు ఆగాలని డాక్టర్ సూర్యరావు తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో పలుమార్లు రక్తదానం చేసిన జి.కృష్ణమోహన్, పోలిశెట్టి తాతీలు, గుబ్బల సత్తి రాజు, పేపకాయల శివకుమార్, పి.మణికుమార్ లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలోబుద్ధరాజు సత్యనారాయణ రాజు,చింతపల్లిసుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా, ఎస్.శ్రీ నగేష్, రామారావు, పార్థసారథి, కొమ్మూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ మరిడమ్మ అమ్మవారి పందిరి రాట

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా శనివారం ఉదయం 8.30 గంటలకు అమ్మవారి పందిరి రాట వేయుటకు ముహూర్తం నిర్ణయించడమైనదని, దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి సిహెచ్.రామ మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవస్థాన వంశపారంపర్య చైర్మన్ చింతపల్లి బ్రహ్మజీ పాల్గొంటారని, కావున యావన్మంది భక్తులు, గ్రామస్థులు పాల్గొనాలని ఆయన కోరారు.

కోనసీమ తిరుమలలో బండారు ప్రత్యేక పూజలు

- ఆలయ అభివృద్ధికి చర్యలు

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : కొత్తపేట నియోజకవర్గం నుంచి నాలుగోసారి భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు శుక్రవారం కోనసీమ తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బుధవారం రాత్రి నియోజకవర్గానికి చేరుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందం మొదటిసారిగా కోనసీమ ఆలయంలో నాలుగోసారి ఎన్నికైన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాడపల్లి ఆలయానికి ఇచ్చేసిన బండారు దంపతులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండారు మాట్లాడుతూ కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు భారీ మెజార్టీ అందించిన కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేయడంతోపాటు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, రాష్ట్ర టిఎన్టియుసి కార్యనిర్వహ కార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ రాయల జగన్నాథం తదితరులు ఉన్నారు.

నగరాన్ని పూర్తి స్థాయి శానిటేషన్‌తో కాలుష్యరహిత నగరంగా తీర్చి దిద్దాలి..

-ఆహ్లాదకరంగా పచ్చదనంతో కూడిన పరిశుభ్రత నగరంగా సుందరీ కరణ అవసరం

-శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమహేంద్రవరంను కాలుష్య రహిత నగరముగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ (శానిటేషన్) పక్కా ప్రణాళికతో నిర్వహించేలా కృషి చేయాలని రాజమండ్రి సిటీ నుంచి గెలుపొందిన శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో రాజమండ్రి నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న శానిటేషన్, డీసిల్టేషన్, ఫాగింగ్, స్ట్రెయింగ్ నిర్వహణ వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ కె దినేష్ కుమార్ తో కలిసి ఆయన భవిష్యత్ కార్యాచరణ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ఎన్ని మౌలిక సదుపాయులు కల్పించినప్పటికీ పూర్తి స్థాయిలో మెరుగైన శానిటేషన్ పక్కాగా నిర్వహించలేకపోతే నగరానికి తగిన గుర్తింపు ఉండదన్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సక్రమంగా పారిశుద్ధ్య నిర్వహణ, డీసిల్టేషన్, ఫాగింగ్, స్ట్రేయింగ్ నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పక్కా ప్రణాళికతో నిర్వహిస్తు అమలు చేయాల్సి ఉందన్నారు. నగరంలో అనేక మాల్స్, పార్కు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఉన్నాయని ప్రతి రోజు వివిధ పనులకు సంబందించి వర్తక వ్యాపారస్తులు, సందర్శకులు బయట నుంచి కూడా వస్తుంటారన్నారు . వారికి రాజమహేంద్రవరం నగరం పచ్చదనంతో పరిశుభ్రంగా ఉందనే ఆలోచన వచ్చే విధంగా నగరాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిదంగా వాంబే గృహాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణను పక్కా ప్రణాళికతో అమలు చేయాలని ఆయన పలు సూచనలు చేసారు. మున్సిపల్ కమీషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ కాలుష్యరహిత స్వచ్ఛమైన నగరంగా రాజమహేంద్రవరాన్ని తీర్చిదిద్దడంలో ప్రజా ప్రతినిధులు అందిస్తున్న పలు సూచనలు, సలహాలను ఆచరణలోనికి తీసుకొని అమలు చేస్తామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య, శానిటేషన్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ నగర ప్రజలతో గౌరవ మర్యాదలతో చక్కని సత్ప్రవర్తన కలిగివుండాలన్నారు. భారత ప్రభుత్వం , భారత కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం కింద ఏటా జాతీయ నగర రేటింగ్‌ను ప్రచురిస్తుందని, టాప్ 20 రేటింగ్‌లో ఆకుపచ్చ అత్యంత పరిశుభ్రమైన నగరంగా గుర్తిస్తారన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 యొక్క తాజా ర్యాంకింగ్ ఇండోర్‌ను భారతదేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరంగా గుర్తించిందన్నారు. మన రాజమహేంద్రవరం నగరాన్ని కూడా ఆదిశగా అత్యంత పరిశుభ్రమైన నగరంగా అందరి సమిష్ట భాగస్వామ్యం, కృషి తో తీర్చిదిద్దుదామన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ పి ఎం సత్యవేణి, యంహెచ్ఓ డా వి. వినూత్న, శానిటరీ సుపర్వైజర్ ఐ. శ్రీనివాస్, ఆర్ ఎం సి అధికారులు శానిటరీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి బ్లడ్ సెంటర్ వారితో అనుసంధానమై కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ రక్తదాన శిబిరాన్ని కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రటరీ డా॥ ఎన్.సుగుణ రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య కళాశాల స్థాపించిన నాటినుండి ఆదిత్య కళాశాలల చైర్మెన్ డా॥ ఎన్.శేషారెడ్డి సహకారంతో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమందికి సహాయపడ్డాయని, అలాగే రాబోయే రోజుల్లో కూడా మావంతు సహకారం అందిస్తామని అన్నారు. రక్తదానం చేసిన ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులను, ఉపాధ్యాలను, అలాగే రక్తదానం చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదిత్య మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కళాశాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆయన అన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చెర్మెన్ వై.డి.రామరావు విచ్చేసారని, అలాగే డా॥ డి.రామ్మోహన్ ప్రసాద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆమె అన్నారు.

తమ కళాశాలకు చెందిన అధికమంది విద్యార్థినులు సమాజసేవ అవశ్యకతను తెలుసుకుని తమవంతు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నందుకు అభినందించారు. ప్రస్తుతం రక్తనిల్వలు లేక ఇబ్బందులు పడుతున్న అనారోగ్యలకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటార్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన విద్య

- హెచ్‌డబ్లూఓ బి.శ్రీవల్లి

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : వసతి గృహంలో విద్యతోపాటు అన్ని సౌకర్యాలతో రాష్ట్ర ప్రభుత్వం వసతిని కల్పిస్తుందని, కావున పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థినిలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని, భవిష్యత్‌ను ఉన్నతంగా రూపుదిద్దుకోవాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి బి.శ్రీవల్లి తెలిపారు. శుక్రవారం ఆమె తెలుపుతూ వసతి గృహంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినిలకు విద్యతో పాటు పౌష్టికాహారంతో పాటు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి వీలుగా ఉంటుందని కావున ప్రతీ ఒక్క విద్యార్థిణి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. వసతి గృహంలో ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారాలలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ఆయా సమయాలలో ఉదయం పాలు, అల్పాహారం, వేరుశెనగచిక్కి, సాయంత్రం 4.30 గంటలకు అల్పాహారం, రాత్రి 7.30కు భోజనం, స్నాక్స్, ప్రతీరోజు ఉదయం పాలు, వారంలో మూడు రోజులు చికెన్, వారంలో ఆరుసార్లు కోడిగ్రుడ్డు వంటివి విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని కావున ఈ అవకాశం విద్యార్థినిలు సద్వినియోగం చే